
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 117 | సోమవారం 17 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-

## ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి..

# డీఎస్సీపై చర్చించండి

### వైసీపీకి సీఎం చంద్రబాబు సవాల్

### శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 17):**
మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019--24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై దబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి- మిగతా2లో

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

### శిథిలమైన హాస్టళ్లను వేరే భవనాల్లో షిఫ్ట్ చేస్తున్నాం

### శాసనసభలో మంత్రి సవిత



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 17):**
రూ.500 కోట్ల సాస్కి నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిర్ణయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, మరమ్మతులకు నిధులు కేటాయించామని తెలిపారు. వర్షా కాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మొదటిరోజు సోమవారం శాసనసభలో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానాలిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న బీసీ గురుకులాలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ బీసీ గురుకులాల భవనాలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది కొత్తగా - మిగతా2లో

## పోలీసు వాహనాల్లోనే

# గంజాయి

### ఇదేనా కూటమి పాలన?

### వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్



**(అంకుశం, తాడేపల్లి, ఆగస్టు 17):**
గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన పోలీసుల వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లు కనిపిస్తే రాష్ట్రంలో వ్యవస్థలు ఎంతగా దిగజారిపోయాయో అర్థమవుతోందని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు . ప్రకాశం జిల్లా అద్దంకి మండలం శంఖవరప్పాడు వద్ద ఇద్దరు ఎస్ఐలు ప్రయాణిస్తున్న కారు ఆటోను ఢీకొట్టడం, కారు నుంచి గంజాయి, మద్యం బాటిళ్లు, పోలీసు యూనిఫాం లభించాయన్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని తన ఎక్స్ ఖాతాలో ఆయన ట్వీట్ చేశారు. ఘటనను వీడియో తీసి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన ప్రజలను బెదిరించడం మరింత దారుణం. నిజాన్ని బయటపెట్టడమే నేరమా? ప్రశ్నించడమే తప్పా? అంటూ మండిపడ్డారు. ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, శంఖవరప్పాడు వద్ద జరిగిన దాన్ని ఏదో ఒక్క ఘటనగా కొట్టిపారేయలేం. రెండేళ్లుగా వ్యవస్థలను ప్రజలకోసం కాకుండా రాజకీయ కక్షసాధింపులకు, ప్రత్యర్థుల గొంతు నొక్కడానికి, మీ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, మీ ఎమ్మెల్యేలతో కలిసి కలెక్షన్లు తెచ్చిపెట్టుకోవడానికి, వాడుకున్న ఫలితమే ఈ పతనం. వ్యవస్థలను రాజకీయ - మిగతా2లో

### గ్రూప్-1పై సీబీఐ విచారణకు మేం సిద్ధం..

## మీరు డీఎస్సీపై సిద్ధమా?

### ప్రభుత్వానికి శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సవాల్

### విద్యాశాఖ మంత్రి లోకేష్ అడ్డంగా దొరికిపోయాడు

### పారదర్శకతకు పాతర వేశారని ఆయనే ఒప్పుకున్నాడు



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 17)):**
కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ--2025లో భారీగా అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించడంతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ కూటమి

## పంచాయతీరాజ్

# ఏఈ కుటుంబం ఆత్మహత్య

### గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం

### బాధ్యులపై చర్యలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశం

**(అంకుశం, అమరావతి, ఆగస్టు 17):**
రాజమహేంద్రవరం సమీపంలో రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిపై నుంచి పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నూకరాజు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. గల్లంతైన వారిని గుర్తించి రక్షించేందుకు యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బందాల సేవలను వినియోగించాలని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి తూర్పు గోదావరి, కాకినాడ జిల్లాల ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. ఏఈ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, ఇందులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.-

మిగతా2లో



## ఎమ్మెల్సీ నాగబాబుకు కేబినెట్ హోదా

### ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**(అంకుశం, అమరావతి, ఆగస్టు 17):**
ఆంధ్రప్రదేశ్‌లో పచ్చదనం, అటవీ విస్తీర్ణం, పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్)' ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగేంద్రరావు ( నాగబాబు) నామినేట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనకు క్యాబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో అటవీ పరిరక్షణ, పచ్చదనం పెంపు కలిపి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతానికి పెంచడం ఏపీ గ్రీన్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని 2047 నాటికి సాధించే దిశగా ఏపీ గ్రీన్ పనిచేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేయడానికి ఏపీ గ్రీన్ గవర్నింగ్ బోర్డు, ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు జిల్లాస్థాయిలో పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఏపీ గ్రీన్ లక్ష్యాలు, కార్యక్రమాల అమలులో వివిధ శాఖలు, జిల్లాస్థాయి సంస్థల మధ్య సమన్వయం సాధించడం, కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, వాటి పురోగతిని పర్యవేక్షించడం - మిగతా2లో

## 'వందేమాతరం గేయాన్ని కాంగ్రెస్ అవమానించింది

జాతీయ గేయం వందేమాతరంను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఈ గేయాన్ని రచించిన బంకిం చంద్ర చటోపాధ్యాయతోపాటు దేశ ప్రజలకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ చిత్తోర్‌గఢ్‌లో జరిగిన ఓ సభలో పాల్గొన్న అమిత్ షా, శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వందేమాతరం గేయాన్ని మధ్యలోనే ఆపేయాలని సోనియా కోరినట్లు ఆరోపించారు. ఆ దృశ్యాలను దేశమంతా టీవీల్లో చూసిందన్నారు. వందేమాతరాన్ని పాడినందుకు స్వాతంత్ర్య సమరయోధులు తూటాలు, లాఠీ దెబ్బలను తిన్నారని, జైలు పాలయ్యారని అమిత్ షా గుర్తు చేశారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే హస్తం పార్టీ వందేమాతరం గేయాన్ని మరిచిపోయిందని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచిన తర్వాత ఎర్రకోటతో పాటు జెండా ఆవిష్కరణ జరిగిన అన్ని చోట్లా వందేమాతరం ఆలపించారని తెలిపారు. "సోనియా జీ, 140 కోట్ల మంది ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారు. మీరు చేసిన ఈ పాపాన్ని దేశ ప్రజలు ఎప్పటికీ క్షమించరు. 'వందేమాతరం' గేయాన్ని అసంపూర్ణంగా వదిలేయాలని ఎవరైనా ఎలా ఆలోచించగలరు? కాంగ్రెస్ పార్టీ దీనికి సిగ్గుపడాలి" అని అన్నారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన 'అటల్ గౌరవ్ స్మృతి సమారోహ్'లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన 21 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పోఖ్రాన్ పరీక్షల తర్వాత అంతర్జాతీయ ఒత్తిడి ఉన్నప్పటికీ, భారతదేశాన్ని అణు శక్తిగా మార్చడంతో సహా వాజ్‌పేయీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. వాజ్‌పేయి ప్రభుత్వం తన హయాంలో గ్రామాలను రోడ్లతో అనుసంధానించిందని, జాతీయ రహదారులను నిర్మించిందని గుర్తుచేశారు. గిరిజన అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఘనత కూడా వాజ్‌పేయీదేనని ఆయన కొనియాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గిరిజన సంక్షేమానికి నిరంతరం ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.

**సోనియా గాంధీపై బీజేపీ నేతల ఫిర్యాదు**

మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఆదివారం కర్ణాటకలోని ఉర్వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ప్రవర్తన జాతీయ గేయాన్ని అగౌరవపరచడమేనని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నాయకత్వం జాతీయ గేయం 'వందేమాతరం' పట్ల తీవ్రమైన అగౌరవాన్ని కలిగి ఉందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాలపై దుమారం రేగింది. జెండావందనం సందర్భంగా వందేమాతరం పూర్తి గేయాన్ని ఆలపించకుండా ఆ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ మధ్యలోనే అడ్డుకున్నారని బీజేపీ ఆరోపించింది. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. తల్లి, తనయుడు, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు పూర్తి వందేమాతరాన్ని ఆలపించడానికి ఇష్టపడుతున్నట్లు లేదని, కొందరి ఆలోచనాధోరణి 1947కి పూర్వం ఎలా ఉందో ఆ తర్వాతా అలాగే ఉందని విమర్శించారు. వందేమాతరం పూర్తి గేయాన్ని ఎందుకు వేశారంటూ కార్యకర్తల్ని సోనియా ప్రశ్నించారని, అది ఎంతో సిగ్గుచేటు అని బీజేపీ అధికార ప్రతినిధి గోపాలకృష్ణ అగర్వాల్ మండిపడ్డారు. అయితే, బీజేపీ విమర్శలకు కాంగ్రెస్ వివరణ ఇచ్చింది. వివాదమేమీ లేదని కొట్టిపారేసింది.

## పంచాయతీరాజ్ ఏఈ కుటుంబం ఆత్మహత్య

-మొదటిపేజీ తరువాయి

ఈ ఘటన నుంచి బయటపడిన నూకరాజు మనుమడి పరిస్థితిని కూడా ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. బాలుడికి అవసరమైన వైద్య సాయం అందించి పూర్తి స్థాయిలో కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కార మార్గం ఉంటుందని, క్షణికావేశం, మానసిక ఒత్తిడికి లోనై ఎవరూ ప్రాణాలు తీసుకునే నిర్ణయాలు తీసుకోవద్దని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెదిరింపులు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణం పోలీసులను, సంబంధిత అధికారులను సంప్రదించి చట్టపరమైన సహాయం పొందాలని సూచించారు. ప్రాణం అమూల్యమైనదని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు.

## రూ.500 కోట్లతో ఎంజేపీలకు శాశ్వత భవనాలు

-మొదటిపేజీ తరువాయి

10 బీసీ గురుకులాలు స్థాపించామని, వాటిలో 5 రాయలసీమలో, మరో 5 ఉత్తరాంధ్రలో నెలకొల్పామని తెలిపారు. ఆరు బీసీ బాలికల గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. బీసీ బాలికల డ్రాపౌట్ల నివారణకు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. 50 మంది విద్యార్థుల కంటే తక్కువగా ఉన్న బీసీ హాస్టళ్లను గురుకులాల్లో విలీనం చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత ఏపీలో 32 బీసీ గురుకులాలు మాత్రం ఉన్నాయని, 2014--19 మధ్య 75 బీసీ గురుకులాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని మంత్రి సవిత గుర్తు చేశారు. వాటిలో 25 ఎంజేపీలకు శాశ్వత భవనాల కోసం రూ.40 కోట్లను ఆనాడు మంజూరుచేయగా, 70 నుంచి 80 శాతం మేర పనులు సైతం పూర్తయ్యాయని అన్నారు. తరవాత వచ్చిన ప్రభుత్వం బీసీ గురుకులాలను పట్టించుకోకుండా గాలి కొదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసంపూర్తి గా నిలిచిపోయిన భవనాలకు నిధులు మంజూరు చేసిందన్నారు.గోనబావి, మడకశిర, రొద్దం, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో ఉన్న గురుకులాల పనులు పున:ప్రారంభించామని, త్వరలోనే వాటిని పూర్తి చేసి బీసీ బిడ్డలకు అంకితం చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్సీ నాగబాబుకు కేబినెట్ హోదా

-మొదటిపేజీ తరువాయి

వంటి కీలక బాధ్యతలను ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా నాగబాబు నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే పచ్చదనం పెంపు, పునర్వనీకరణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు జిల్లాస్థాయి వ్యవస్థలను అనుసంధానిస్తూ సమర్థవంతమైన అమలు వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ నియామకం కీలకంగా నిలవనుంది. రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దష్టిలో ఉంచుకుని పర్యావరణ సమతుల్యతను కాపాడటం, అడవులు, చెట్ల విస్తీర్ణాన్ని పెంచడం, పునర్వనీకరణ కార్యక్రమాలను విస్తత స్థాయిలో చేపట్టడం వంటి అంశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదనడానికి ఏపీ గ్రీన్ ఏర్పాటు, దాని ఎగ్జిక్యూటివ్ కమిటీకి చైర్‌పర్సన్ నియామకం నిదర్శనంగా నిలుస్తుందని కూటమి నాయకులు వెల్లడించారు.

## క్రోచెట్ లేస్ కళకు కొత్త వెలుగు

**-- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 552 మందికి**




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 17):** ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చొరవతో హస్తకళాకారుల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు నింపే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పది రోజుల క్రితం నరసాపురం ఇంటర్నేషనల్ లేస్ సెంటర్‌లో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో దష్టి లోపాలు గుర్తించిన 552 మంది క్రోచెట్ లేస్ కళాకారులకు సోమవారం ఉచిత కళ్లద్దాలు అందజేశారు. ఈ నెల 9వ తేదీన నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 700 మంది కళాకారులకు కంప్యూటరైజ్డ్ పవర్ టెస్టులు, కంటి ఒత్తిడి పరీక్షలు, రెటీనా స్కానింగ్, స్లిట్ ల్యాంప్ పరీక్షలు నిర్వహించి కంటి ఆరోగ్యాన్ని అంచనా వేశారు. నాటి పరీక్షల్లో 552 మందికి కళ్లద్దాలు అవసరమని నిర్ధారణ కావడంతో, అక్కడే ఫ్రేములు తయారు చేసి ఉచితంగా అందించే ఏర్పాటును ఉప ముఖ్యమంత్రివర్యులు చేశారు. శిబిరంలోనే కళాకారులు తమకు నచ్చిన ఫ్రేమ్‌లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు. పది రోజుల్లో అవసరం ఉన్న ప్రతి కళాకారుడికీ ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. ఇదే శిబిరంలో 45 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు చేయాలని వైద్యులు సూచించగా, మరుసటి రోజే 12 మందికి కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు పూర్తి చేయించిన విషయం విదితమే. తదుపరి ఆచంట, అత్తిలి తదితర గ్రామాల్లో నేత్ర వైద్య శిబిరాలు పూర్తవగా, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వారికి తదుపరి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి.. డీఎస్సీపై చర్చించండి

-మొదటిపేజీ తరువాయి

అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పోలీసు వాహనాల్లోనే గంజాయి

-మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాలకు, మీ కలెక్షన్లకు వాడుకుంటే చివరకు అవి ఎంతగా భ్రష్టుపడతాయో ఈ ఘటన కళ్లకు కడుతోంది. ఈనేపథ్యంలో, ఇద్దరు ఎస్సైలు ప్రయాణిస్తున్న కారు, తాగిన మత్తులో ఉన్న డ్రైవర్ ఒక ఆటోను ఢీకొట్టడం, ఆటోలో ఉన్నవాళ్లు తీవ్రంగా గాయపడ్డం, యాక్సిడెంట్ అయిన తర్వాత ఆ కారును చుట్టుముట్టడం, ఆ కారులో ఉన్న ఇద్దరు ఎస్సైలు మత్తులో ఉన్న పరిస్థితిలో ఉండడం, ఆ కార్ డిక్కీలో గంజాయి, మద్యం, పోలీస్ యూనిఫాం దొరకడం, చివరకు అక్కడున్న ప్రజలే జర్నలిస్టులుగా మారి, జరిగిన ఘటనను వీడియో తీసి వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేస్తే, "వీడియోలు తీయొద్దు, కేసులు పెడతాం" అని అక్కడకు చేరుకున్న మరో సీఐ, బెదిరిస్తున్నారంటే మీ పాలనలో పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోంది. నిజాన్ని బయటపెట్టడమే నేరమా? ప్రశ్నించడమే తప్పా? ఈ ఇద్దరు పోలీసు అధికారులు ప్రైవేటు పార్టీలు నిర్వహించారని, మద్యం, గంజాయి అక్కడ వాడారని, ఆ పార్టీలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారన్న సమాచారం మరింత దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఘటనా స్థలం నుంచి కారులో ఉన్న ఆ ఇద్దరు పోలీసు అధికారులను స్థానిక టీడీపీ నాయకులు తప్పించారన్న ఆరోపణలు కూడా అత్యంత తీవ్రమైనవి. నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన వ్యవస్థతో అధికార పార్టీ నాయకుల కుమ్మక్కు ఎంత లోతుకు వెళ్లిందో ఈ ఘటన బయటపెడుతోంది. అలాంటప్పుడు రాష్ట్రంలో పోలీస్‌స్టేషన్లలో కేసుల నమోదు నుంచి విచారణ వరకు నిష్పక్షపాతంగా జరుగుతుందని ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు.

## గ్రూప్--1పై సీబీఐ విచారణకు మేం సిద్ధం.. మీరు డీఎస్సీపై సిద్ధమా?

-మొదటిపేజీ తరువాయి


లోకేష్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీ అక్రమాలపై మేం నిలదీస్తున్నందుకే, మంత్రి లోకేష్ రాజీనామాను డిమాండ్ చేస్తున్నందుకే.. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన గ్రూప్--1 పరీక్షలో అక్రమాలు జరిగాయని ఈ వెన్నుపోటు కూటమి ప్రభుత్వం ఎదురుదాడి చేస్తోందన్నారు. 'మా హయాంలో ఏ తప్పూ జరగలేదు. గ్రూప్--1 పై సీబీఐ విచారణ చేయించుకోవచ్చు, దానికి మేం పూర్తి సిద్ధంగా ఉన్నాం. మరి మేం డిమాండ్ చేస్తున్నట్టుగా మీరు నిర్వహించిన డీఎస్సీపైన కూడా సీబీఐ విచారణ జరిపించడానికి ఎందుకు భయపడుతున్నారు? విద్యాశాఖ మంత్రి సభలో అడ్డంగా దొరికిపోయారు. మేం అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా, అధికారులతో చెప్పిస్తున్న ఆవుకథనే మళ్లీ చెబుతున్నారు.' అని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

ఒకే వ్యక్తికి రెండు బాధ్యతలు అప్పగించడం పారదర్శకతకు పాతరేయడం కాదా? ప్రశ్నపత్రాలు తయారు చేసే ఎస్‌ఈఆర్టీ బాధ్యతను, పరీక్షను నిర్వహించే డీఎస్సీ కన్వీనర్ బాధ్యతను చట్టంలో ఎక్కడా లేకపోయినా ఒకే వ్యక్తికి ఎందుకు అప్పగించారు? ఇది పారదర్శకతకు పాతర వేయడం కాదా? గతంలో ఏ నవీన్ అనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కీలక విభాగంలో ఎందుకు పెట్టారు? అతనికి ఎన్ఓసీ అవసరం లేదని మంత్రి అంటున్నారు. అసలు ఆ రూల్స్ మంత్రి లోకేష్‌కి తెలుసా? ఆ నవీన్‌కు ముందుగా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ఇచ్చి, మెరిట్ లిస్టులో పెట్టి.. ఆ తర్వాత ఎందుకు తీసేశారు? సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాలేదని మీరు చెబుతున్నారు. కానీ, అతనికి కాల్ లెటర్ రాకపోగా, తన ఐడీని ఉద్దేశపూర్వకంగా బ్లాక్ చేశారని విద్యాశాఖ అధికారులకు అతనే స్వయంగా మెయిల్ చేశాడు కదా? వీటన్నింటిని బట్టి చూస్తే పేపర్ లీకేజీ జరిగిందన్నది సుస్పష్టం. ఆ బండారం బయటపడుతుందనే నవీన్ అనే వ్యక్తిని బ్లాక్ చేసి ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో కలెక్టరేట్లలో బహిరంగంగా మెరిట్ జాబితాలను ఉంచేవారు. కానీ ఇప్పుడు కేవలం ఎస్ఎంఎస్ పంపి చేతులు దులుపుకున్నారు. పక్కవాడికి మార్కులు ఎలా వచ్చాయో, ఉద్యోగం ఎలా వచ్చిందో అభ్యర్థులకు తెలియకుండా చీకట్లో ఉంచారు. అచ్చెన్నాయుడు మంత్రి హోదాలో ఉండి సమాధానం చెప్పలేక నన్ను 'దద్దమ్మ' అని వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడు. వ్యవసాయాన్ని భ్రష్టుపట్టించింది ఎవరో, ఎవరికి పాలనా అనుభవం ఉందో రాష్ట్ర ప్రజలకే బాగా తెలుసు. ఇలాంటి అహంకారం, ఒళ్లు పొగరు ఉన్న వ్యక్తులు మంత్రి పదవికి అర్హుల్లో కాదో ఆ వెన్నుపోటు పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని బొత్స సత్యనారాయణ హితవు పలికారు.

# విద్యార్థుల గొంతును ఇకపై ఎవరూ అణచలేరు

నీట్ పేపర్ లీక్ సహా వివిధ పరీక్షల అక్రమాలపై ఆందోళనలకు దిగిన విద్యార్థులపై కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ, అధికారాన్ని ప్రశ్నిస్తూ నిలబడిన భారత యువత ధైర్యం, పట్టుదలను కొనియాడారు. ముఖ్యంగా ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థినులు ఎదుర్కొన్న వేధింపులు, దూషణలు, హింసను ప్రస్తావిస్తూ వారికి తన మద్దతు ప్రకటించారు. విద్యార్థులతో ఇటీవల నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వీడియోను రాహుల్ గాంధీ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'జవాబుదారీతనం కోసం పోరాడుతూ, మోద హింసాత్మక పాలనకు ఎదురు నిలిచిన భారత యువత ధైర్యం, స్థైర్యం ప్రశంసనీయం. శాంతి, ప్రేమ, హాస్యాన్ని ఆయుధాలుగా చేసుకుని యువత తమ గళాన్ని వినిపించింది. అధికారాన్ని ప్రశ్నించడం, తమ హక్కుల కోసం నిలబడటం ప్రజాస్వామ్యంలో కీలకం. బీజేపీ కార్యకర్తల నుంచి దురుసు ప్రవర్తన, మాటల దాడులు, హింసను ఎదుర్కొన్నప్పటికీ విద్యార్థినులు వెనక్కి తగ్గలేదు. కొంతమందిని ప్రధాని మోదీకి క్షమాపణ చెప్పే పరిస్థితికి కూడా నెట్టారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న ప్రతి ఒక్క యువతిపై తనకు గర్వంగా ఉంది. ఇక వారి గొంతులను ఎవరూ అణచలేరు. విద్యార్థులు తమ సమస్యలను బహిరంగంగా చెప్పుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది' అని రాహుల్ గాంధీ అన్నారు.

**పుణెలో 'ఛత్రోన్ కీ గూంజ్'**



ఇక విద్యార్థులతో తన సమావేశాలను కొనసాగించనున్నట్లు రాహుల్ తెలిపారు. ఆగస్టు 22న పుణెలో 'ఛత్రోన్ కీ గూంజ్' పేరుతో మరో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈసారి కార్యక్రమం ప్రత్యేకంగా విద్యార్థినుల కోసమే నిర్వహించనున్నట్లు తెలిపారు. 'ఇప్పుడు అమ్మాయిలు మాట్లాడతారు. దేశం వింటుంది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను నేరుగా వినడం, వారి అనుభవాలను దేశ ప్రజల ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**ఆగస్టు 5న విద్యార్థులతో భేటీ**

రాహుల్ గాంధీ ఈ నెల 5న విద్యార్థులతో సమావేశమైన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐదుగురు విద్యార్థులు ఆయనతో కలిసి మీడియా ముందుకు వచ్చారు. వారిలో మోడల్ రియా అహిర్ కూడా ఉన్నారు. ముంబైలో విద్యార్థుల నిరసన సందర్భంగా పోలీసు వ్యాన్‌ను అడ్డుకుంటూ ఆమె నిలబడిన ఫొటో అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అయింది. తనపై ఆన్‌లైన్‌లో వేధింపులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ రియా అహిర్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

ఇక దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల నిరసనల్ని కూడా రాహుల్ గాంధీ ఇటీవల జరిగిన ఛత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో ప్రస్తావించారు. ఈ నిరసనలు చీకటిలో వెలుగు దివ్వెలా నిలిచాయని, తమ భయాల్ని పక్కనబెట్టి పోరాడిన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే సమస్యల్ని పరిష్కరించేందుకు ద్వేషం, హింసను ఆశ్రయించబోమని స్పష్టం చేసిన రాహుల్ గాంధీ 'ప్రేమ, ఆప్యాయతతో వ్యవస్థను మారుస్తాం' అని చెబుతూ, యువత కూడా అదే మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు హాజరయ్యారు. తీవ్రంగా కురిసిన వర్షానికి మైదానంలో నీళ్లు నిలిచిపోవడం, బురద పేరుకుపోయి నప్పటికీ పెద్ద ఎత్తున యువత కార్యక్రమానికి తరలివచ్చారు. రాహుల్ గాంధీ రాకకు ముందు ముంబయికి చెందిన ర్యాపర్లు డ్యాన్స్ ప్రదర్శనలు చేశారు. కార్యక్రమానికి ముందు రోజు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలో బైక్ ర్యాలీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అంతకుముందు హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలు, పోటీ పరీక్షలకు సంబంధించిన ఇబ్బందుల్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు తెలిపారు

# పార్లమెంట్‌ను అణచివేసి రబ్బర్ స్టాంప్‌గా మార్చలేరు

లోక్‌సభ సమావేశాల్లో నీట్-యూజీ 2026 పరీక్షా అక్రమాలు, విద్యార్థుల ఆందోళనలపై లేవనెత్తిన మూడు సెట్ల ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో తిరస్కరించడంపై కాక్రోచ్ జనతా పార్టీ కో-కన్వీనర్ సౌరవ్ దాస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పాలనలో 'ప్రశ్నోత్తరాల సమయం' అత్యంత కీలకమైనదని, దీనిని అడ్డుకోవడం ద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని ప్రజల నిఘా నుంచి ప్రభుత్వం రక్షిస్తోందని ఆయన విమర్శించారు. అనేక వారాల పాటు సాగిన నిరసనల్లో పోలీసుల చర్యల గురించి హోం మంత్రి అమిత్ షా పార్లమెంటును ఉద్దేశించి నేరుగా ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. "ఇటీవల ముగిసిన లోక్‌సభ సమావేశాల్లో కాక్రోచ్ జనతా పార్టీ నేతృత్వంలోని యువజన నిరసనలకు సంబంధించిన మూడు సెట్ల ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతించకపోవడం ఆందోళనకరం. లోక్‌సభ ఎంపీ మాథేశ్వరన్ వి.ఎస్. మూడు సెట్ల ప్రశ్నల (నోటీసు రిఫరెన్స్ నెం. 101799, 101801) ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నుంచి సమాధానాలు కోరారు. ఈ ప్రశ్నలను పార్లమెంటులో అడగలేకపోతే, ప్రభుత్వాన్ని ఎక్కడ జవాబుదారీగా చేయాలి? నిరసనల ద్వారానా? ఆ కీలక వారాల్లో హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు ముందుకు వచ్చి, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదు

నీట్-యూజీ 2026 అభ్యర్థులకు రీఫండ్‌లు, పేపర్ లీక్ ఆందోళనలు, ఢిల్లీలో నిరసనకారులకు నీరు వంటి ప్రాథమిక



సౌకర్యాలను నిరాకరించడం, శాంతియుత ప్రదర్శనల పట్ల ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలను ఎంపీ అడిగారు. అయితే, రూల్ 41(2) కింద అనేక నిబంధనలను ఉటంకిస్తూ ప్రశ్నలను పార్లమెంటరీ అధికారులు తిరస్కరించారు. "పార్లమెంటును ఏయే అంశాలపై సమాధానాలు కోరారో మీరే చూడండి. 1. నీట్-యూజీ 2026 దరఖాస్తు ఫీజుల రీఫండ్ 2. ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా అపనమ్మకం 3. ఢిల్లీలో సీజేపీ నిరసనకారులకు తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలను నిరాకరించడం 4. నిరసన చేస్తున్న విద్యార్థులు, యువతపై ప్రభుత్వ వైఖరి 5. విద్యార్థుల సంక్షేమం, పేపర్ లీక్‌లు, విద్యా సంస్కరణలు 6. శాంతియుత నిరసన తెలిపే తమ ప్రాథమిక హక్కును వినియోగించుకుంటున్న పౌరుల పట్ల వైఖరి. అయితే, ఈ ప్రశ్నలను రూల్ 41(2) వివిధ క్లాజులను ఉటంకిస్తూ తిరస్కరించారు" అని సీజేపీ నేత సౌరవ్ దాస్ అన్నారు. ఇలా ప్రజాస్వామ్య సంస్థలు సభలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిరాకరించినప్పుడు, పౌరులకు తమ నిరసనలను వీధుల్లోకి తీసుకువెళ్లడం తప్ప మరో మార్గం ఉండదని సౌరవ్? దాస్ అభిప్రాయపడ్డారు. ఎంపీలను ప్రశ్నలు అడగకుండా అడ్డుకోవడం, ప్రభుత్వం- ప్రజల మధ్య వారధిగా పార్లమెంట్ పోషిస్తున్న పాత్రను బలహీనపరుస్తుందన్నారు. ఇలాంటి చర్యల వల్ల కార్యనిర్వాహక నిర్ణయాలకు పార్లమెంట్? ఒక 'రబ్బర్ స్టాంప్'గా మారుస్తుందని అన్నారు. "కార్యనిర్వాహక వర్గాన్ని ప్రశ్నించే ఎంపీ హక్కు ఏదో విధానపరమైన సమస్య కాదు. అది వాస్తవానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటిది. అపారమైన ప్రజా అధికారాన్ని కలిగి ఉన్న మంత్రులు ప్రజలచే ఎన్నికైన ప్రతినిధులకు జవాబు చెప్పాల్సి ఉంటుంది కాబట్టే ప్రశ్నోత్తరాల సమయం ఉంది. లేకపోతే, ప్రజలు రోడ్లపైకి రావాల్సి వస్తుంది. మీరు పార్లమెంట్‌ను అణచివేసి మీ అసంపూర్ణ విధానాలకు దానిని రబ్బర్ స్టాంప్‌గా మార్చలేరు. మీరు యువతను విస్మరించలేరు. ఇది మా దృష్టిలో భారతదేశం కాదు!" అని సౌరవ్ దాస్ అన్నారు. నీట్ పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ నెలలో జబ్పీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దేశవ్యాప్త నిరసనలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం జూలై 25న ఆందోళనలను తాత్కాలికంగా విరమించినప్పటికీ, విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది.

## పల్లె ఉమా మేడమ్ కు ఘనంగా నివాళులు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 17** కీర్తిశేషులు శ్రీమతి పల్లె ఉమా మేడం గారి 66వ జయంతి సందర్భంగా సోమవారం శ్రీనివాస డిగ్రీ కళాశాల యందు విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు అధ్యాపకేతరులు అందరము ఈరోజు శ్రీమతి పల్లె ఉమా మేడం గారి 66వ జయంతి వేడుకలను కళాశాల యందు ఘనంగా జరుపుకోవడం జరిగింది శ్రీమతి పల్లె ఉమా మేడం గారు బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు పేద విద్యార్థిని విద్యార్థులకు చేసినటువంటి సేవ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఇట్లు ప్రిన్సిపల్ ఎమ్.ముసలిరెడ్డి శ్రీనివాస డిగ్రీ కళాశాల ధర్మవరం బృందం పాల్గొన్నారు.

## కరాటేలో కదిరి విద్యార్థుల జాతీయ స్థాయి ప్రతిభ



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:17:** ఆదివారం చిక్కబల్లాపూర్ జిల్లా,గౌరిబిదనూరులోని పి.యు కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్లో కదిరి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ విషయాన్ని మాస్టర్ అక్బర్ అలీ తెలిపారు.కదిరి నుండి వెళ్లిన విద్యార్థులు కథాస్ విభాగంలో పాల్గొని పతకాలు సాధించారు.బంగారు పతకాలు సాధించిన అమ్మాయిల ఆరెంజ్ బెల్ట్ విభాగం లో సాదియా,ఆయేషా – గోల్డ్ మెడల్ సాధించగా,ఎల్లో బెల్ట్ విభాగం కౌశిక్,అబుబకర్ సిద్దిక్,అప్ప – గోల్డ్ మెడల్ సాధించారు.మాస్టర్ అక్బర్ అలీ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు కరాటే బాక్సింగ్ లాంటి యుద్ధ కళలు ఎంతో అవసరమని తెలిపారు.జాతీయ స్థాయిలో కదిరి విద్యార్థులు బంగారు పతకాలు సాధించడం స్థానికంగా గర్వకారణంగా నిలిచింది.విజేతలను మాస్టర్ అక్బర్ అలీ అభినందించి,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## నల్లమాడలో ఘనంగా
## పల్లె ఉమా 66వ జయంతి వేడుకలు



**అంకుశం న్యూస్,నల్లమాడ, ఆగష్టు:17:** సత్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండల కేంద్రంలో కన్వీనర్ మైలే శంకర్ నివాసములో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి శ్రీమతి పల్లె ఉమాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి కాయ కర్పూరం సమర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.శ్రీమతి పల్లె ఉమా మేడం జయంతి సందర్భంగా తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ మైలే శంకర,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు తదితరులు మాట్లాడుతూ పల్లె ఉమా విద్యారంగం, రాజకీయ, శ్రీసామాజిక సేవా కార్యక్రమాలలో క్రియా శీలకంగా వ్యవహరించేవారని టిడిపి నాయకులను,కార్యకర్తలను కన్నబిడ్డల వల్లే చూసుకునేవారని, వారు లేని లోటు తీర్చలేనిదని,కార్యకర్తలను ఏ ఆపద వచ్చినా ఓదార్చి వారికి ఆర్థిక సాయం అందజేసేవారిని, స్వర్గములో ఉన్న పల్లె ఉమా ఆశీస్సులు నాయకులు, కార్యకర్తలపై ఉంటాయని మేము నమ్ముతున్నామని, ఎన్నికల సమయంలో ప్రచారం చేసి పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేసేవారని,సమైక్యాంధ్ర కోసం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేస్తే వారిని అరెస్టు చేసి నిరాహార దీక్షను భగ్నము చేస్తే ఆ దీక్షను కొనసాగించి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చారని,నాయకులు కార్యకర్తలు పల్లె ఉమాని కన్నతల్లిలా భావించే వారిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కొట్లో మంజూ రెడ్డి,అరవింద్ బాబు,మణి కుమారి,మాజీ ఎంపీటీసీ చంద్ర,ఆర్ వి రమణ,ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవ,అశోక్ కుమార్,ఈశ్వరయ్య, మైలే డీలర్ శంకర,అరుణ్ కుమార్,అమర్నాథ్, నాగేంద్ర,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో
## ఉచిత వైద్య శిబిరం !



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 17** ధర్మవరం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో పరిషత్ సేవ విభాగ్, మరియు శ్రీ కోదండరామ జల లింగేశ్వర స్వామి అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో, శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారిచే, ఉచిత వైద్య శిబిరం. సోమవారం ధర్మవరం రామ్ నగర్ శ్రీ కోదండరామ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. 130 మందికి పైగా రోగులను పరీక్ష చేసి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. అత్యవసర చికిత్స అవసరమైనటువంటి రోగులను తిరుపతికి తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.. శ్రీ సత్యసాయి జిల్లా విశ్వహిందూ పరిషత్ సేవా ప్రముఖ్ ఆర్ కేశవ యాదవ్, విభాగ్ కార్యదర్శి పులిచెర్ల వేణుగోపాల్, దేవరకొండ రామానుజులు, బైసాని శ్రీనివాస గుప్తా (గోరంట్ల) జల్లా రాము, బీరే శ్రీనివాసులు, నల్లమాడ మనోహర్, టేకూరి శేషాద్రి, సిరివెళ్ల దామోదర్, గుడిబండ మహేష్, కండె విశ్వనాథ్, మరియు శ్రీ కోదండరామస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పామిశెట్టి కృష్ణయ్య, పూజారి వెంకటరాముడు, గట్టు చౌడప్ప, పామిశెట్టి వెంకటేష్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల నిరసన....



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు, 17** మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు స్థానిక అంబేద్కర్ సర్కిల్లో మున్సిపల్ పారిశుద్ధ్య/ఇంజనీరింగ్ కార్మికులు మానవహారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష, చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జె వి రమణ, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేకల బాబు, ముకుంద, కోశాధికారి లక్ష్మీ ఓబిలేసు, ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు బొగ్గు నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, హైకోర్టు ఆదేశాల మేరకు శాశ్వత స్వభావం కలిగిన మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని జ×ుఖ గా డిమాండ్ చేస్తున్నామని, అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేసి, మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.31,000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు,. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ చెల్లించాలని, విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు హెల్త్ కార్డులు అందించాలని, కార్మికుల ఇతర సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, శీనా, పోకిరి వెంకటేష్, ఆది, రమేష్, సూరి సూరి, దస్తగిరి, తదితర కార్మికులు పాల్గొనడం జరిగింది

## తాడిపత్రి భూ వ్యవహారంలో 4 మంది ఉద్యోగుల సస్పెన్షన్..

- : మరో 3 మందికి ఛార్జ్ మెమోలు జారీ..
- : నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటాం..
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 17 :** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోనితాడిపత్రి మండలం, తాడిపత్రి గ్రామంలోని సర్వే నం.770–జు2లోని ూఎ.2.40 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22–ూ(1)(ఎ) నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించేందుకు జరిగిన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమగ్రంగా రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరిశీలనలో భాగంగా ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లోని నమోదులో మార్పులు జరిగినట్లు కనిపించడం, తహసీల్దార్ కార్యాలయంలో ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో 17, 18 పేజీలు కనిపించకపోవడం, 1–దీ రిజిస్టర్ మరియు అడంగల్ లో డి.పట్టా (ా.జ.)గా నమోదు ఉండటం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో "సీలింగ్ ల్యాండ్" ప్రస్తావన ఉండటం, అలాగే ఆర్డీఓ కార్యాలయంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో జ.జ.చీశీ.2963/75 తాడిపత్రి కింద సర్వే నంబర్ 770–జు2, ూఎ.2.40 సెంట్లకు సంబంధించిన నమోదు ఉండటం వంటి అంశాలు గుర్తించబడ్డాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు భూ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం, అవసరమైన విచారణ/ధృవీకరణ చేయకపోవడం, రికార్డుల్లోని వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం మరియు విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వంటి అభియోగాలపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపట్టారు.

**4 మంది ఉద్యోగుల సస్పెన్షన్..:**

తాడిపత్రి అప్పటి తహసీల్దార్ (ఖీూజ) మరియు ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ జి.సోమశేఖర్ సంబంధిత రెవెన్యూ, ల్యాండ్ సీలింగ్ రికార్డులను పూర్తిగా పరిశీలించకుండా ప్రతిపాదన సమర్పించడం, రికార్డుల్లోని ముఖ్యమైన వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.

మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.ఈశ్వర్ రెడ్డి అవసరమైన విచారణ నివేదిక సమర్పించకపోవడం, సంబంధిత రెవెన్యూ మరియు ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా ధృవీకరించకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.

గ్రామ రెవెన్యూ అధికారి కె.వెంకటస్వామి అవసరమైన విచారణ/ధృవీకరణ చేయకపోవడం, రికార్డుల్లోని ముఖ్యమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై గ్రామ రెవెన్యూ అధికారిని సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.

జూనియర్ అసిస్టెంట్ ఎస్.మహమ్మద్ షఫీ ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకుండా సంబంధిత ఎండార్స్మెంట్ జారీ ప్రక్రియలో వ్యవహరించడం, కీలకమైన రికార్డు నమోదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.

**ముగ్గురికి ఛార్జ్ మెమోలు జారీ :**

అనంతపురం ఆర్డీఓ కార్యాలయం డిప్యూటీ తహసిల్దార్ యు.రాజేంద్రప్రసాద్ ఆర్డీఓ కార్యాలయంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో ఉన్న జ.జ.చీశీ.2963/75 ఎఖ, ాఎ.చీశీ.770–జు2 నమోదు పరిశీలించకపోవడం, సంబంధిత వ్యత్యాసాలను కాంపిటెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేశారు.

కలెక్టరేట్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ (ల్యాండ్ రిఫార్మ్స్ లో డిప్యుటేషన్) కె.పవన్ కుమార్ సంబంధిత భూ ఫైల్ను పరిశీలించే సమయంలో ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేసి శాఖాపరమైన విచారణకు చర్యలు చేపట్టారు.

అనంతపురం ఆర్డీఓ కార్యాలయం అప్పటి డిఏఓ (ఇంచార్జి) ఎస్.బి.కుళ్లాయప్ప ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లోని కీలక నమోదులను సక్రమంగా పరిశీలించకపోవడం, సంబంధిత రికార్డులతో ప్రతిపాదనను సరిపోల్చి వ్యత్యాసాలను కాంపిటెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేశారు.

మొత్తంగా ఈ వ్యవహారంలో 4 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసి, మరో 3 మంది ఉద్యోగులకు ఛార్జ్ మెమోలు జారీ చేసి శాఖాపరమైన విచారణకు చర్యలు చేపట్టారు.

ప్రభుత్వ భూములు, ల్యాండ్ సీలింగ్ భూములు మరియు నిషేధిత ఆస్తులకు సంబంధించిన రికార్డుల పరిశీలనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేదా రికార్డుల ధృవీకరణలో లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యతలో లోపాలు గుర్తించిన సందర్భాల్లో నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నల్లమాడలో ఘనంగా
## పల్లె ఉమా 66వ జయంతి వేడుకలు



**అంకుశం న్యూస్,నల్లమాడ, ఆగష్టు:17:** సత్యసాయి జిల్లా,పుట్టపర్తి నియోజకవర్గం, నల్లమాడ మండల కేంద్రంలో కన్వీనర్ మైలే శంకర్ నివాసములో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి శ్రీమతి పల్లె ఉమాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి కాయ కర్పూరం సమర్పించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.శ్రీమతి పల్లె ఉమా మేడం జయంతి సందర్భంగా తెలుగుదేశం నాయకులు మండల కన్వీనర్ మైలే శంకర,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు తదితరులు మాట్లాడుతూ పల్లె ఉమా విద్యారంగం, రాజకీయ, శ్రీసామాజిక సేవా కార్యక్రమాలలో క్రియా శీలకంగా వ్యవహరించేవారని టిడిపి నాయకులను,కార్యకర్తలను కన్నబిడ్డల వల్లే చూసుకునేవారని, వారు లేని లోటు తీర్చలేనిదని,కార్యకర్తలను ఏ ఆపద వచ్చినా ఓదార్చి వారికి ఆర్థిక సాయం అందజేసేవారిని, స్వర్గములో ఉన్న పల్లె ఉమా ఆశీస్సులు నాయకులు, కార్యకర్తలపై ఉంటాయని మేము నమ్ముతున్నామని, ఎన్నికల సమయంలో ప్రచారం చేసి పార్టీ గెలుపునకు తన వంతు కృషి చేసేవారని,సమైక్యాంధ్ర కోసం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేస్తే వారిని అరెస్టు చేసి నిరాహార దీక్షను భగ్నము చేస్తే ఆ దీక్షను కొనసాగించి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చారని,నాయకులు కార్యకర్తలు పల్లె ఉమాని కన్నతల్లిలా భావించే వారిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్,హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,కొట్లో మంజూ రెడ్డి,అరవింద్ బాబు,మణి కుమారి,మాజీ ఎంపీటీసీ చంద్ర,ఆర్ వి రమణ,ఆటో యూనియన్ అధ్యక్షులు కేశవ,అశోక్ కుమార్,ఈశ్వరయ్య, మైలే డీలర్ శంకర,అరుణ్ కుమార్,అమర్నాథ్, నాగేంద్ర,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత్రికేయ మిత్రులందరికు నమస్కారములు??,

### 14వ బెటాలియన్లో పనిచేస్తూ అమరులైన పోలీసు అధికారులు ,సిబ్బంది కుటుంబాలకు సంక్షేమ ప్రయోజనాలపై సమీక్ష సమావేశం



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ ఆగస్టు 17** మండల పరిధిలోని జంతలూరులోని 14వ బెటాలియన్లో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఆఫీసర్స్ మరియు కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాదాలు, అనారోగ్యం తదితర కారణాలతో మృతి చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబాలకు రావాల్సిన ఫ్యామిలీ బెనిఫిట్స్, సంక్షేమ ప్రయోజనాలపై కమాండెంట్ ప్రభు కుమార్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా జారీ చేసిన మెమో ఆధారంగా, యూనిట్ కమాండెంట్ ప్రభు కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. మృతి చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులతో నేరుగా మాట్లాడి వారికి అందాల్సిన ఫ్యామిలీ పెన్షన్, ఇతర ఆర్థిక ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు తదితర అంశాలను సమీక్షించారు. కుటుంబ సభ్యులకు అందాల్సిన ప్రయోజనాల్లో ఏమైనా పెండింగ్లో ఉన్నా, సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఉన్నా వాటిని గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ సమస్యలు, కుటుంబాల అభ్యర్థనలను సమగ్రంగా నమోదు చేసి డీజీపీ కార్యాలయానికి నివేదించి, పరిష్కారం కోసం ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. దాని ద్వారా మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం, పోలీసు శాఖ ద్వారా రావాల్సిన ప్రతి ప్రయోజనం సకాలంలో అందేలా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకారంతో నిరంతరం సమీక్షిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి, ఏవో విజయలక్ష్మి, లైజనింగ్ ఆఫీసర్ ఆర్ఎస్ఐ నవీన్ కుమార్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య, ఏ సెక్షన్, బి సెక్షన్ సూపరింటెండెంట్లు, కార్యాలయ సిబ్బంది, అలాగే మృతి చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలుడి మిస్సింగ్ కేసును గంటలోనే ఛేదించిన కదిరి టౌన్ పోలీసులు

### డయల్ 100కు వచ్చిన ఫిర్యాదుపై వేగంగా స్పందించి బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగింత



అంకుశం న్యూస్, కదిరి,ఆగస్టు:17:కదిరి పట్టణంలోని వలి సాబ్ కాలనీకి చెందిన బాలుడు సోమవారం మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు.కుమారుడు ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించడంతో పాటు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సమాచారం అందిన వెంటనే కదిరి టౌన్ పోలీసులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు.టౌన్ సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బ్లూకోర్ట్ సిబ్బంది పిసీ నంబర్ 2541 రమేష్, 271 రఫీ రంగంలోకి దిగి బాలుడి కోసం విస్తృతంగా గాలించారు.ఈ క్రమంలో కదిరి పట్టణంలోని ఓ పండ్ల వ్యాపారి బండి వద్ద బాలుడు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న బాలుడిని అక్కడి మహిళ గుర్తించి తన వద్దకు తీసుకుని, వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తూ సురక్షితంగా ఉంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు బాలుడిని క్షేమంగా కదిరి టౌన్ పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు సమక్షంలో బాలుడిని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. తప్పిపోయిన తమ కుమారుడిని కేవలం గంట వ్యవధిలోనే గుర్తించి క్షేమంగా అప్పగించిన పోలీసులకు బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టౌన్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు, ఎవరితో ఉన్నారు అనే విషయాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, చిన్నారుల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. కదిరి టౌన్ పోలీసులు వేగంగా స్పందించి సమన్వయంతో చేపట్టిన గాలింపు చర్యల ఫలితంగా బాలుడు గంటలోపే సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చడం పట్ల డి.ఎస్.పి, మరియు సీఐ సిబ్బందిని అభినందించారు.

# అనంతలో 22న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన..!




**బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్ధరాంపురం గ్రామాల పరిధిలో పలు చోట్ల స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..**

**అంకుశం న్యూస్ బుక్కరాయసముద్రం ఆగస్టు 17 :** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు చంద్రబాబు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయ సముద్రం మండలం కొర్రపాడు, సిద్ధరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,



ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్ధరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జగదీష్ పరిశీలించారు – ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

– ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి,ఆగస్టు,17:** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు




పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 224 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,ఎస్డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో 3వేల కోట్లు అభివృద్ధి పనులు

**మంత్రి నారా లోకేష్ కు నియోజకవర్గ ప్రగతి నివేదిక**

**అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రి లోకేష్ ను కలిసిన పరిటాల సునీత**

**అంకుశం న్యూస్ విజయవాడ ఆగస్టు 15** రాప్తాడు నియోజకవర్గం చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో మూడు వేల కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ కు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత వివరించారు అందుకు సంబంధించిన నివేదికను అందజేశారురెండేళ్ల మన కూటమి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో 3వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రి లోకేష్ ను ఆయన ఛాంబర్ లో ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఆమె వేయించిన ప్రచార పత్రాన్ని అందజేశారు. అందులో ఉన్న అంశాలను చూసి.. పలు ప్రాజెక్టుల గురించి ప్రత్యేకంగా ఆరా తీశారు. ఇందులో



ప్రధానంగా సంక్షేమానికి గాను రూ.1208.65 కోట్లు, అభివృద్ధి కోసం రూ.1700.74 కోట్లు.. మొత్తం రూ.2919.39 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మాత్రమే రూ.433కోట్లు, మహిళల రుణాలుకు రూ.516కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.136కోట్లు తల్లికి వందనంకు రూ.110 కోట్లు అందజేసినట్టు చెప్పారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ నిర్మాణంతో పాటు సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం, నియోజకవర్గంలో ఇతర చెరువుల మరమ్మత్తులు కొరకు 810 కోట్లకు అనుమతులు మంజూరయ్యాయన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లకు 70కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.11కోట్లు, 220 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్టు వివరించారు. ఒక నియోజకవర్గానికి రెండేళ్లలో 3వేల కోట్లు కేటాయించడం అనేది చిన్న విషయం కాదని.. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్నారు. నియోజకవర్గం కోసం కమిట్మెంట్ తో పని చేస్తున్నారన్నారు. ఇదే స్పూర్తితో మరింత అభివృద్ధి దిశగా వెళ్లాలని మంత్రి లోకేష్ సూచించారు...

# రాయలసీమ రైతులను ఆదుకోండి

**ప్రస్తుతం సాగు చేస్తున్న ఒక్క పంటకైనా నీళ్ళు ఇవ్వండి**

**హంద్రీనీవా లైనింగ్ పనులవల్ల భూగర్భజలాలు అడుగంటి ఉద్యాన రైతులు అల్లాడుతున్నారు**

**హంద్రీనీవా నుంచి 52 టీఎంసీలు వస్తే ఒక్క ఎకరాకైనా నీళ్ళు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జిల్లాకు నీళ్ళు తరలిస్తున్నారు**

**పంటలు కళ్ళముందు ఎండుతుంటే అది చూడలేక రైతులు హంద్రీనీవా కాలువ నీళ్ళు వాడుతుంటే వారిపై బెదిరింపులా?**

**యం.యల్.సి వై. శివరామ రెడ్డి.**

అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 17 :

రాయలసీమ రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, వ్యవసాయానికి పెద్ద పీట వేస్తాం, రైతులను అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తాం అని కూటమి ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి ఎక్కాడా కనబడటం లేదని రాయలసీమ జిల్లాల నుండి హంద్రీనీవా ద్వారా నీళ్ళు తరలిస్తూ రైతుల కళ్లముందే నీళ్లు తరలిపోతుంటే ఈ జిల్లా రైతాంగం మాత్రం వాటిని వాడుకునే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరమని యం.యల్.సి వై. శివరామ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.రైతులు ముందస్తుగా పంటలు వేసుకొని వర్షాభావంవల్ల పంటలు ఎండుతుంటే, తమ కళ్ళముందు వెళుతున్న హంద్రీనీవా నీళ్ళు పంటలు తడపడానికి వాడుకుంటుంటే వారిపై కేసులు పెడతామని, మోటార్లు ఎత్తుకెల్తామని రైతులను అధికారులు బెదిరించడాన్ని యం.యల్.సి వై. శివరామ రెడ్డి తప్పుబట్టారు.కనీసం ఒక్కపంటకైనా నీళ్ళు అందించి చిన్న,సన్నకారు రైతులను ఆదుకోవాలని అయన అధికారులను కోరారు.రెండేళ్లుగా అతివృష్టి,అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నాయి. కానీ రెండేళ్లుగా ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి ఒక్క సహకారం అందించలేదు పైసా ఇవ్వలేదు.కరువు మండలాలుగా ప్రకటించినా, పంటలు దెబ్బతిన్నా బీమా రూపంలో ఆర్థికసాయం ఇవ్వలేదు. రైతులను పట్టించుకునే నాథులు కరువయ్యారు. అధికారిక లెక్కల ప్రకారమే జిల్లాలో 7 లక్షల 10 వేల ఎకరాలు బీడుగా ఉంది. మరోవైపు తుంగభద్ర జలాల ఆధారంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో నార్లు వేసుకున్న రైతుల పరిస్థితి అయోమయంగా ఉంది.



ఇలాంటి కష్టకాలంలో ప్రజాప్రతినిధులు మాటలకు, రాజకీయాలకే పరిమితం కాకుండా రైతులను ఆదుకునే విషయంలో చొరవ చూపాలని అయన కోరారు. మరోవైపు పక్క రాష్ట్రాలు వాళ్ళ వాటా నీళ్ళను సమర్థవంతంగా వినియోగించుకోనేలా ప్రయత్నిస్తుంటే ఇక్కడ అధికారులు మాత్రం ముఖ్యమంత్రి నియోజకవర్గానికి నీళ్ళు ఎంత వేగంగా తరలించి అయన మెప్పు పొందాలని చూస్తున్నారే తప్ప రాయలసీమ కరువు జిల్లాలైన అనంతపురము,సత్యసాయి,కర్నూలు జిల్లాల రైతాంగాన్ని ఎలా ఆదుకోవాలని అలోఅచించక పోవడం సిగ్గుచేటని తెలిపారు. కనీసం నీళ్ళు ఎంతకాలం ఎంతమేర ఇవ్వగలుగుతారో తెలుపడం లేదు. వర్శాబావ పరిస్థితులు ఉన్నాయి కనుక ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కూడా కల్పించడం లేదు. లైనింగ్ చేసి హంద్రీనీవా నుంచి 52 టీఎంసీలు వస్తే ఒక్క ఎకరాకైనా నీళ్ళు ఇవ్వకుండా ముఖ్యమంత్రి జిల్లాకు నీళ్ళు తరలిస్తున్నారే మరి ఇక్కడి రైతాంగ పరిస్థితి ఏమిటని అయన ప్రశ్నించారు. హంద్రీనీవా లైనింగ్ పనులవల్ల భూగర్భజలాలు అడుగంటి ఉద్యాన రైతులు అల్లాడుతున్నారు, సాగు చేసిన పంటలు కూడా వాడు ముఖం పడుతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అటు సాగు, ఇటు తాగునీటి పరిస్థితులపై ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదు. హంద్రీనీవా నుంచి 52 టీఎంసీలు తెచ్చామని ఉమ్మడి జిల్లాలోని 160 చెరువులకు ఇచ్చామంటున్నారు. ఎన్ని చెరువులు పూర్తిగా నింపారు? ఎక్కడ ఎంత పంటలు పండించారు? ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని అలాగే రైతాంగానికి ప్రస్తుతం వేసిన ఒక్క పంటకైనా నీళ్ళు అందించి ఆదుకోవాలని ఆయన తనదైన శైలిలో తెలిపారు.

## వడ్డె పాలెంలో మక్కా వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఆగస్టు 17 అంకుశం న్యూస్** ప్రసిద్ధి చెందిన కులదైవత నాగర్పమ్మ పుణ్యక్షేత్రం వడ్డె పాలెం దేవస్థానంలో మక్కా వారి కుటుంబ సభ్యులు నాగర్పమ్మ కొలుపులు ఘనంగా నిర్వహించారు. ఈ నాగర్పమ్మ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగారపమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగర్పమ్మ కృపవలన సకల సౌభాగ్యాలు కలగాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని దారపనేని ఆకాంక్షించారు. ఈ నాగర్పమ్మ కొలుపుల్లో మక్కా నాగరాజు కుటుంబ సభ్యులు, చెనికల పెదమాల కొండయ్య (పెద్దాయన) చెనికల మల్లికార్జున, మానం మల్లికార్జునరావు, మానం నాగేశ్వరరావు, మానం బాజీ యాదవ్, మానం నాగేంద్ర,, ఓబయ్య, మక్కా వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, నాగర్పమ్మ దర్శనార్థం వచ్చినవారికి మక్కా వారి కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రజల అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి...

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**పిజిఆర్ఎస్ కు 526 అర్జీలు**



**అంకుశం న్యూస్అనంతపురం ,ఆగస్టు 17:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోసోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ పి జి ఆర్ ఎస్ సమావేశం భవన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెల్ (పి జి ఆర్ ఎస్ )మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తో పాటు డిఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుఆనంద్, రామ్మోహన్ మల్లికార్జున రెడ్డి,కిరణ్మయి, జిల్లాపౌరసరఫరాల శాఖ మేనేజర్ రమేష్ రెడ్డి ప్రజల నుండిఅర్జీలనుస్వీకరించారు. మొత్తం అర్జీలు 526 కాగా ఇందులో రెవెన్యూ కు సంబంధించి 262 అలాగే 264 దాకా రెవెన్యూ క్లినిక్ అర్జీలు వచ్చాయి. ఈసందర్భంగా అధికారులను ఉద్దేశించిజిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని విడాలని సదరు అర్జీలకు సంబంధించిన ఆడిట్ కు ప్రాధాన్యత గా పూర్తి చేయాలని ఇందులో నాణ్యతతోకూడినచర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలనునిర్ణీతసయంలో అర్జీల సమస్యలను బాధ్యత తో పరిష్కరిం చాలని జాయింట్ కలెక్టర్ ఆయా శాఖల అధికారుల నుఆదేశించారు. వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీదారుల్లో భరోసా కల్పించాలని తెలిపారు. అర్జీలు పదే పదే రీ ఓపెన్ కి తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం ద్వారా ప్రజలకు అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. సీ.ఎమ్.ఓ కార్యాలయం మరియు ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను కూడా సత్వరమే పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి ,డి ఆర్ డి ఏ పి డి శైలజ, డ్వామా పిడి సలీం భాష, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణేష్ కు ఉత్తమ సేవా అవార్డు సత్కరించిన గ్రామప్రజలు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 17:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా విశిష్ట సేవల అందించినందుకు గాను మండపేట మండలం తాపేశ్వరం శివారు పేకేటి పాకలు గ్రామానికి చెందిన బోక్క లక్ష్మి గణేష్ కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఈ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆదివారం పేకేటి పాకలు గ్రామంలోని ఆలయం వద్ద పార్టీలకు అతీతంగా గణేష్ కు సన్మాన సభ ఏర్పాటు చేసి సాలువ పూలదండలతో ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన గణేష్ కు ఈ అవార్డు రావడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. గణేష్ మాట్లాడుతూ అవార్డు రావడంతో తనపై మెరుగైన సేవలు అందించడలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. గ్రామస్తులు తనపై చూపించిన ప్రేమాభిమానాలను మరిచిపోలేనన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న గణేష్ ను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంపీడీవో సత్యనారాయణ, ఉన్నతాధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాపేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు వాసంశెట్టి గోవిందరాజు, తాపేశ్వరం సొసైటీ డైరెక్టర్ చీకట్ల గోవిందరాజు, ఎంపీటీసీ పంపన లక్ష్మి పద్మారావు, గణేష్ తండ్రి మాచరయ్య, పితాని ధనరాజు భవిరిశెట్టి భాస్కరరావు గ్రామస్తులు ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.